www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
30-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 97

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## దుర్గామాత ఆశీస్సులు భక్తులపై ఉండాలి

### దుర్గ మాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

పాపన్నపేట్ మార్చ్ 29 (సిరి న్యూస్) : మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.



2




# రాజకీయ చదరంగంలో తాగునీటి కటకట !

- పెద్దల పంచాయితీలో పేదలే పావులు
- విద్యుత్ నగర్ ప్రజల దుస్థితి
- రెండేళ్లుగా మూతపడిన వాటర్ ప్లాంట్
- ఎంపీ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం
- రాజకీయాలకు ప్రజలు బలి

రామచంద్రాపురం, మార్చి 29( సిరి న్యూస్ ): "పెద్దల పంచాయితీలో పేదలే పావులు" అన్న సామెతను తలపించేలా భారతి నగర్ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు రాజకీయ పార్టీల నాయకుల మధ్య నెలకొన్న వివాదం కారణంగా కాలనీ మెయిన్ వాటర్ ట్యాంక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ గత రెండేళ్లుగా మూతపడిపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల మధ్య తలెత్తిన రాజకీయ విభేదాల కారణంగా వాటర్ ప్లాంట్ మూసివేయబడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వేసవికాలం ప్రారంభమై ఇప్పటికే రెండు నెలలు గడిచినా తాగునీటి సమస్యకు పరిష్కారం కనిపించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యను కాలనీ ప్రజలు మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పరిస్థితి మారకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు అంటున్నారు. ప్రతి రోజు తాగునీటి కోసం కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకుంటుండగా, మరికొందరు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న వేసవి తీవ్రతతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులే రాజకీయ కక్షల్లో చిక్కుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాజకీయాలు చేయడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.



3

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం పెంపొందాలి

- బసవ కళ్యాణ్‌లోని సరస్వతి పీఠము సదానంద మఠానికి 80వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి
- గుమ్మడిదల కృష్ణానంద స్వామి ఆశ్రమంలో పుష్పార్చన

## రామేశ్వరం బండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామేశ్వరం బండ జిహెచ్ఎంసి ఇంద్రపురి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

3



పటాన్ చెరు, మార్చి 29, (సిరి న్యూస్): ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం రామేశ్వరం బండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



## ఏడుపాయల ఆలయానికి బస్సులు ఏవీ?

- ఆర్టీసీ నిర్లక్ష్యంతో భక్తుల తీవ్ర ఇబ్బందులు
- జాతరకి మాత్రమే బస్సుల, తర్వాత సేవలు నిలిపివేత



2





# ఏడుపాయల ఆలయానికి బస్సులు ఏవీ?

- **ఆర్టీసీ నిర్లక్ష్యంతో భక్తుల తీవ్ర ఇబ్బందులు**
- **జాతరకి మాత్రమే బస్సుల, తర్వాత సేవలు నిలిపివేత**

**పాపన్నపేట్ మార్చ్ 29 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకంగా బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ, ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం విషయంలో మాత్రం స్పష్టమైన నిర్లక్ష్యం కనిపిస్తోంది. నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి వచ్చే ఈ ఆలయానికి రెగ్యులర్ బస్సులు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మహాశివరాత్రి జాతర సమయంలో మాత్రమే ప్రత్యేక బస్సులు నడిపి, జాతర ముగిసిన వెంటనే సేవలను నిలిపివేయడం భక్తుల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఇది తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితమైపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా జంట నగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఏడుపాయలకు చేరుకోవడానికి ప్రైవేటు వాహనాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. అధిక ఛార్జీలు చెల్లించాల్సి రావడంతో పాటు, భద్రతా సమస్యలు కూడా ఎదురవుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఏడుపాయల ఆలయానికి నిరంతర బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.








# దుర్గామాత ఆశీస్సులు భక్తులపై ఉండాలి

**దుర్గ మాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు**

**పాపన్నపేట్ మార్చ్ 29 (సిరి న్యూస్) :** మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈవో వీరేశం సిబ్బంది శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.





# రామేశ్వరం బండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామేశ్వరం బండ జిహెచ్ఎంసి ఇంద్రపురి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు, మార్చి 29, (సిరి న్యూస్):** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం రామేశ్వరం బండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామేశ్వరం బండ పరిధి లోని నాలుగు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించడం పట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడంతో పాటు నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి, రమేష్, వంకదోత్ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం పెంపొందాలి

- బసవ కళ్యాణ్‌లోని సరస్వతి పీఠము సదానంద మఠానికి 80వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి
- గుమ్మడిదల కృష్ణానంద స్వామి ఆశ్రమంలో పుష్పార్చన





**గుమ్మడిదల, మార్చి 29 (సిరి న్యూస్):** ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని సదానంద మఠాధిపతి రంగంపేట పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారు భక్తులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణ్‌లో ఉన్న సరస్వతి పీఠము సదానంద మఠానికి 80వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారు ఎంపికైన సందర్భంగా గుమ్మడిదలలో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆదివారం పురపాలక సంఘ కేంద్రం గుమ్మడిదలలోని శ్రీ కృష్ణానంద సరస్వతి ఆశ్రమం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వామివారికి పాదపూజ, పుష్పార్చన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భౌతిక అభివృద్ధితో పాటు ఆత్మిక అభివృద్ధి కూడా అవసరమని, మనసుకు శాంతి, సమాజానికి శ్రేయస్సు ఆధ్యాత్మిక మార్గంలోనే సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ధ్యానం, సేవా భావం, సత్సంగం వంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.

యువత ఆధ్యాత్మికత వైపు మళ్లితే సమాజంలో మంచి మార్పులు వస్తాయని, కుటుంబాల్లో ఐక్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే గురుభక్తి, సంస్కారాలు మన సంస్కృతికి బలమని వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. భక్తి మార్గంలో నడిచే వారు ఎప్పటికీ మానసిక ప్రశాంతతను పొందుతారని, సద్గురువుల ఆశీస్సులు ఉంటే జీవితం సాఫల్యవంతమవుతుందని స్వామివారు పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమ, సేవాభావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతో జీవించాల్సిన అవసరం ఉందని ఉపదేశించారు. భక్తులు, శిష్యులు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి స్వామివారి శిష్య బృందం హాజరైనారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



**వెల్దుర్తి,మార్చి 29,(సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలంలోని హల్దీ వాగు పరివాహక ప్రాంతం అయినా పంతులపల్లి - బస్వాపూర్ గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను వెల్దుర్తి పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని అట్టి ఇసుక ట్రాక్టర్ కు ఎటువంటి అనుమతులు లేవని అక్రమంగా వేరే చోటికి తరలిస్తున్నారని అట్టి ఇసుక ట్రాక్టర్ను వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కట్టిన చర్యలు డి.ఎస్.పి నరేందర్ గౌడ్ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడంతో పాటు పర్యావరణానికి కూడా హాని కలుగుతోంది. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రాత్రి పూట గస్తీ మరియు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాము. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా చేసే వారు కఠిన చట్టపరమైన చర్యలకు గురవుతారని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ హెచ్చరించారు.

# హెచ్‌పివి వ్యాక్సినేషన్‌కు శ్రీకారం




**గుమ్మడిదల, మార్చి 29( సిరి న్యూస్):** గుమ్మడిదల మండల, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ వ్యాక్సిన్ తీసుకునే బాలికలు తప్పనిసరిగా కుటుంబ సభ్యుల్లో ఒకరితో పాటు వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువపత్రం తీసుకురావాలని సూచించారు. పూర్తిగా తల్లిదండ్రుల అనుమతితోనే టీకా ఇవ్వబడుతుందని తెలిపారు. మండల పరిధిలో 14 సంవత్సరాలు నిండిన 221 మంది బాలికలను గుర్తించినట్లు, గ్రామాల వారీగా ప్రతి రోజూ వ్యాక్సినేషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ కేసులను తగ్గించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రికా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ అభివృద్ధిపై కాంగ్రెస్ దృష్టి



**మునిపల్లి మార్చి 29 (సిరి న్యూస్)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తున్నదని రాయికోడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేళాసంఘం గ్రామంలో ఆదివారంనాడు స్థానిక సర్పంచ్ లక్ష్మీ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టదలచిన పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నట్టు ఆయన వివరించారు. స్థానిక సర్పంచ్ లక్ష్మీ సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు తాటిపల్లి ప్రదీప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంగమేశ్వర్ స్థానిక నాయకులు ఖ్యాతం రవీందర్ ఉపసర్పంచ్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి చింతల గట్టు వాణి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ లో అమ్మకు అక్షర మాల



**హత్నూర, మార్చి 29,(సిరి న్యూస్)** హత్నూర మండలం 38 గ్రామ సంఘాల లో చదువు రాని మహిళలకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గత 4 నెలలుగా వాలంటీర్ల ద్వారా చదువు నేర్పించడం జరిగింది. చదువు నేర్చుకున్న 3 వేల మహిళలకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో మహిళలకు చదవడం, రాయడం, గణితం లో పరీక్ష నిర్వహించడం జరిగింది. హత్నూర ఏ పీ ఎం రాజశేఖర్ పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి సి లు , వి ఓ ఏ గ్రామ సంఘాల ప్రెసిడెంట్లు మహిళలు పాల్గొనడం జరిగింది

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట్ మార్చి 29 (సిరి న్యూస్) :** మనస్థాపంతో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం. గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు.కాగా వారం రోజుల క్రితం ఈయన పెద్ద కూతురు ఎంగేజ్ మెంట్ జరిగింది.దీంతో త్వరలో పెళ్లి ఉండడంతో పెళ్లికి డబ్బులు లేక అప్పు కోసం ప్రయత్నం చేస్తున్నాడు.అప్పు ఎక్కడ దొరక్కపోవడంతో మనస్థాపం చెందిన అతను శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకగా ఆదివారం ఉదయం సమయంలో గ్రామ రోడ్డు పక్కన పాడుబడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

### ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న

# బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

■ సోదరభావంతో పండుగలు జరుపుకోవాలని పిలుపు




**రామచంద్రపురం, మార్చి 29, ( సిరి న్యూస్ ):** పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఉన్న మస్జిదే మొహమ్మదియా మస్జిద్ లో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యాన్ని కాపాడుతూ సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ హమీద్, మౌలానా ముఫ్తీ హసదుద్దీన్, ఆలమ్ అంసారి, మొయినుద్దీన్, వాజిద్ పాషా, మహమ్మద్, ముబిన్, మైనారిటీ ప్రెసిడెంట్ అజీముద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాషా తో పాటు ఇతర నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సదుపాయాల పెంపుతో కాలనీకి కొత్త వెలుగు



- మాటలకే కాదు పనిలో చూపించిన శశిధర్ రెడ్డి
- సేవే లక్ష్యం సొంత నిధులతో రోడ్డు పనులు

**అమీన్ పూర్ , మార్చి 29 (సిరి న్యూస్)** అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి లోని లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవా సులు, సమస్యను అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించి రోడ్డుకు కావలసిన మరమత్తులు చేయిస్తా నని కాలనీ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. ఆదివారం సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులు చేయించారు. కాలనీ ప్రజలు శశిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో రెండు సంవత్సరాలుగా రోడ్ల దుస్థితితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు ఎదు ర్కొంటున్న రోడ్డు సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడకూడ దని ఉద్దేశంతో సొంత నిధులతో రోడ్డు మర మ్మతులు చేయించామని చెప్పారు. అధికా రులు స్పందించడంలో ఆలస్యం కావడంతో తానే ముందుకు వచ్చానని పేర్కొన్నారు. ప్రజాసేవ తన బాధ్యతగా భావించి ఈ నిర్ణయం తీసుకున్నాను, అన్నారు. కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులు కూడా చేపడుతా మని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరి ష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తీరుస్తాం

- బాధితులకు అండగా ఉంటాం
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్
- గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



**రామాయంపేట, మార్చి 29 (సిరి న్యూస్)** రామయంపేట 4వ వార్డు (BC కాలనిలో) దిడ్డి వెంకటేష్ మరణించిన విషయము తెలుసుకొని వారి కుంటుంబ సభ్యులను మున్సిపల్ చేర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా పరామర్శించి తక్షణ సహాయంగా ఐదు వేల రూపాయలు అందించారు. వారి కుటుంబ సభ్యులకు అన్నివేళలా అండగావుండి అదుకుంటా మని భరోసా కల్పించడము జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సలర్ బైరామ్ స్వప్నకుమార్ వార్డు యువజన సభ్యులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు స్మశాన వాటిక లో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తమ సొంత నిధులతో బోరు మోటర్ మరియు మంచినీటి సంపు అభివృద్ధి పనుల మరమ్మతులను చేయించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మాజీ బార్డర్ సభ్యుడు అనిల్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## పోతాంశెట్టిపల్లిలో రేపటినుండి పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవాలు



**కొల్చారం మార్చి 29 (సిరి న్యూస్)** కొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు జరగను న్నాయని ముదిరాజ్ సంఘం ప్రకటించింది. ఆలయ కమిటీ నాయకులు దుర్గేష్, బ్రహ్మం, శ్రీనివాస్, పెంటయ్య, ఏగొండ తదితరులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హను మంతరావును, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనే యులు గౌడ్ ను సీనియర్ కాంగ్రెస్ నేత మ్యాడం బాలకృ ష్ణను ఈ ఉత్సవాలకు ఆహ్వానిం చారు. ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఉత్సవాలు ఈనెల 31 నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు జర గనున్నాయన్నారు. భక్తులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు

## స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలో జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

**పాపన్నపేట మార్చి 29 (సిరి న్యూస్):** స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా వెల్ల డించారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని రామంతాపూర్ లో టీఎస్ గ్రామర్ హైస్కూల్లో విశ్వం ఎడ్యు టెక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో మెదక్ జిల్లా పాపన్నపేట నుండి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు నలుగురు పాల్గొన్నారు. వీరిలో ఫస్ట్ కేటగిరీలో పి. మనోహర్ ప్రథమ బహుమతి.. శ్రేష్టాక్షర ద్వితీయ బహుమతి, అక్షిత్, కేటగిరి టు లో ద్వితీయ బహుమతి సాధించి. జాతీయ స్థాయికి ఎంపిక య్యారు. సైపో ద్దిన్ రేసింగ్ స్టార్ గా విజయం సాధించారు. వీరి ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులు దుర్గ, విలాస్, జ్యోతిరాజ్, ప్రధాన్, షీలా, అనురాధ. అపూర్వ ల ను పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరస్పాండెంట్ నిటలా కృష్ణ, సుమన్లు అభినందించారు..

# రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలు

- విజేతగా వైష్ణవి




**పాపన్నపేట, మార్చి 29 (సిరి న్యూస్):** రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన కరెల్ల వైష్ణవి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం హన్మకొండ లో జరిగిన వేడుకలో ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మిట్ట పల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ నగదు, మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, నాగరాజు, నర్సింలు అభినందించారు.

### కీలక అంశాలపై నేడు మీడియా

# ముందుకు కాట శ్రీనివాస్ గౌడ్

- అసెంబ్లీ గౌరవాన్ని దెబ్బతీసిన వ్యాఖ్యలు కాట శ్రీనివాస్ గౌడ్ విమర్శ



**అమీన్ పూర్ మార్చి 29 (సిరి న్యూస్)** పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో సోమవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చలపై స్పందించేం దుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసెంబ్లీలో జరిగిన పరిణామా లపై ప్రజలకు వివరాలు తెలియజేయడం లక్ష్యం అని చెప్పారు. ప్రజాస్వామ్య పరిర క్షణ కోసం తన అభిప్రాయాన్ని వెల్లడించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ తరఫున అధికారిక స్పందన ఇవ్వడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు.

## పోలీస్, రెవిన్యూ అధికారులు తనిఖీలు



**వెల్దుర్తి మార్చ్ 29 (సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలం లోని వెల్దుర్తి,మెల్లూరు, ప్రాంతంలోని హల్దీ వాగు పరివాహక ప్రాంతంలో పోలీస్, రెవిన్యూ అధికారులు ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా అడ్డుకునేందుకు శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాస్, హెచ్చరిం చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకునే వారు పంచాయతీ కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్,ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద గోపులారం లో ఉల్లాస్ పరీక్ష

**మునిపల్లి మార్చి 29 (సిరి న్యూస్)** మునిపల్లి మండలం పెద్ద గోపులారం గ్రామంలో ఆదివారం డ్వాక్రా మహిళలకు ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. గ్రామం నుండి మొత్తం ఒక వంద ముప్పై మంది మహిళలు పరీక్షకు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ బుడ్డ మల్లేశం, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రమేష్ బాబు, సహాయ ప్రాజెక్టు మేనేజర్ నర్సిములు, సహాయ ప్రాజెక్టు మేనేజర్ హౌసింగ్ విభాగం వెంకట్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుధాకర్, వి.ఓ.ఏలు మొగులయ్య, స్వరూప సమక్షంలో కార్యక్రమం జరిగింది. పరీక్షలో ఉత్తీర్ణులైన మహిళలను విజేతలుగా ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు.